www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

# వర్సిటీలకు గుర్తింపు తప్పనిసరి

## నైపుణ్యాభివృద్ధి కేంద్రాల బలోపేతం: మంత్రి సురేశ్



జేఎన్టీయూకే, ఆగస్టు 14: రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు న్యాక్, ఎన్‌బీఏ గుర్తింపును తప్పకుండా పొందాలని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ కోరారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను బలోపేతం చేస్తామని చెప్పారు. సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాకినాడ జేఎన్టీయూకేలో రూ.22 కోట్లతో నిర్మించిన నివేదిత, నాగావళి, నటరాజ వసతి గృహాల్లోని మొదటి, రెండవ అంతస్థులను ఆయన ప్రారంభించారు. ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తామని, 1:2:4 నిష్పత్తిని పాటిస్తామని మంత్రి చెప్పారు. నరసారావుపేట జేఎన్టీయూలో త్వరలో నిర్మాణాలు చేపడతామన్నారు.

MAIN